# అభివృద్ధిని చూసి ఆదరించండి

- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, అక్టోబర్ 31 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి అన్నారు. జిల్లెలగూడలోని బీరప్ప గడ్డ వద్ద కురుమ బంధువుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచకుండా, ఫలితాలు రాగానే పెంచుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 400 లకే గ్యాస్ అందిస్తారని అన్నారు. జిల్లా కురమ సంఘం భవనానికి ఎకరా స్థలం కేటాయించటానికి కృషి చేస్తానని, ఎమ్మెల్సీ నిధుల నుంచి యెగ్గే మల్లేశం కోటి రూపాయల నిధులు ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్, తుక్కుగూడ, జల్‌పల్లి జంట కార్పొరేషన్లు, జంట మునిసిపాలిటీలలోరూ.832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నాలాల అభివృద్ధికి రూ.110 కోట్లతో నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి రూ.280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్‌లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్‌ఫోర్టు నుంచి తక్కుగూడ మీదుగా కందుకూరు వరకు రూ. 6 ,600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు. ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మల్లేశ్, మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, ఫ్లోర్ లీడర్ భూపాల్‌రెడ్డి, అధ్యక్షులు కామేశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్, కార్పొరేటర్లు లావణ్య, అనిల్ కుమార్, బీరప్ప, పద్మఅంజయ్య, వేముల నర్సింహ, రామచందర్, ఇంద్రావత్ రవినాయక్, జ్యోతి, కిశోర్, నవీన్‌గౌడ్, గౌరీశంకర్, రవినాయక్, శ్రీనునాయక్, భరత్, అగమయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, మల్లేశ్

### చెరువుల అభివృద్ధికి కృషి చేశాం

బడంగ్‌పేట్, అక్టోబర్ 31 : నియోజకవర్గంలోని చెరువల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేశానని మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. చందనం చెరువు వద్ద మార్నింగ్ వాక్, జాగింగ్ చేస్తున్న సీనియర్ సిటిజన్లు, యువత, మహిళలను ఆప్యాయంగా కలిసి పలకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జంట కార్పొరేషన్లలోని 11 గొలుసు కట్టు చెరువుల్లో రూ.40 కోట్ల భారీ నిధులు వెచ్చించి ఆధునీకరణ, సుందరీకరణ పనులు చేపట్టామన్నారు చెరువులో తట్టు ప్రాంతాల్లో ముంపు సమస్య పరిష్కారానికి రూ. 110 కోట్లతో నాలాల అభివృద్ధి చేపట్టి వరదనీటి ముంపు సమస్యకు పరిష్కారం చూపెట్టామన్నారు. మరింత అభివృద్ధి కోసం మరొక్కసారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మంత్రి కోరారు.

### అర్రాస్ పెట్టేది కాంగ్రెస్...అభివృద్ధి చేసేది బీఆర్‌ఎస్

ఆర్కేపురం, అక్టోబర్ 31 : మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని ఆర్కేపురం డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతుగా మంగళవారం అల్కాపురిలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో సబితాఇంద్రారెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చుని తెలిపారు.

### సరూర్‌నగర్‌లో....

సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం సరూర్‌నగర్ డివిజన్ నరసింహపురి కాలనీ, జింకలబావి కాలనీ, డాక్టర్స్ కాలనీ, క్రాంతినగర్ కాలనీ, సాయిక్రిష్ణనగర్ కాలనీలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో మంత్రి సబితాఇంద్రారెడ్డిని మించిన నాయకులు మరెవరు లేరన్నారు.


మార్నింగ్ వాక్‌లో కారు
గుర్తుకు ఓటెయ్యాలని మహిళలను కోరుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి


సరూర్‌నగర్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటెయ్యాలని
ఓటరును అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## అభివృద్ధికే పట్టం కట్టాలి


సరస్వతిగూడలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 31 : అభివృద్ధికి పట్టం కట్టాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సరస్వతిగూడలో విద్యాశాఖ మంత్రి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గోపీరెడ్డి విజేందర్‌రెడ్డి, సర్పంచ్ రాము, ఉప సర్పంచ్ కవిత బీఆర్‌ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తీక్, మండల సోషల్ మీడియా కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి,రాయిచెట్టు మల్లేశ్, డీల్లి శ్రీధర్ ముదిరాజ్,ఎగ్గిడి గణేశ్, బర్కం వెంకటేశ్, సంజీవరెడ్డి, గణేశ్ శ్రీకాంత్‌రెడ్డి, జంగయ్య, బూసమోని శ్రీకాంత్, చోటేమియా, పాండురంగారెడ్డి, శ్రీకాంత్, యాదగిరి, వినోద్, ఈశ్వరయ్య, శ్రీనివాస్, బాబు, మల్లేశ్ పాల్గొన్నారు.

### గూడూరులో ...


గూడూరులో ప్రచారం నిర్వహిస్తున్న సురేందర్‌రెడ్డి,నాయకులు

మండల పరిధిలోని గూడూరు, దాసర్లపల్లి గ్రామాల్లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోసం ప్రచారం నిర్వహించారు. పార్టీ అభివృద్ధి పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, ఎంపీటీసీ రాములు, శ్రీహరి, ఐనవోలు మహేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మాజీ డైరెక్టరు పారిజాతం, జిట్టె రాజేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్‌రెడ్డి, దేశం క్రిష్ణారెడ్డి, పాండు, సురేందర్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు సొలిపేట అమరేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, సర్పంచ్ పొలేమోని బాలమణి, అశోక్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల మద్దతు బీఆర్‌ఎస్ పార్టీకి ఉందని తెలిపారు. ప్రతి పక్షాల పార్టీలు ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మరని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహేశ్వరం అభివృద్ధి

మహేశ్వరం, అక్టోబర్ 31: అభివృద్ధికే పట్టం కట్టాలని, మహేశ్వరం నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం పోతర్ల బాబయ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. తెలంగాణకు సీఎం కేసీఆర్ ఒక వెన్నముక లాగా పని చేస్తున్నారని అన్నారు. గొల్ల కురుమలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని అన్నారు. కుల వృత్తులకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, నియోజక వర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, వెంకటేశ్‌యాదవ్, బురమోని నర్సింహయాదవ్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్‌అలీ, పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య, ఎంపీటీసీ కుమారి రాయప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్‌పటేల్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మంత్రికి గజమాలతో స్వాగతం పలుకుతున్న గొల్ల కురుమలు



గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

XIVవ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్
జడ్జి కోర్టు విజయవాడ
F.C.O.P. No. 453/2023
Between:
Ramavath Thavurya Naik @ Tagore Naik ....Petitioner
And
Ramavath Priyanka Bai ...Respondent
పిటీషనర్ తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన
To
రెస్పాండెంట్
Ramavath Priyanka Bai,
W/o. Ramavat Thavurya Naik @ Tagore Naik
D/o. Mudavath Chinne Babu Naik
R/o. D.No.16-5, Adarsh Hills
Near RN Reddy, TKR College
Meerpet, Hyderabad-500097 T.S.
ఈ పై నెంబరు దావాలో రెస్పాండెంట్ అయిన మీరు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు ఆర్డర్ వేసినారు. ది 28-11-2023న సదరు దావా వాయిదా అయి ఉన్నది. ఆ రోజు ఈ పై కోర్టులో మీరుగాని, మీ తరుపున ప్లీడరు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేని యెడల ఈ దావా మీ పరోక్షంలో జరుగును. వాయిదా 28-11-2023
Ramavath Thavurya Naik @ Tagore Naik ...పిటీషనర్
సం/- బి. రంగయ్య, అడ్వకేట్
విజయవాడ